దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నం. 24 నుండి 26

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్వహణ) గుంటూరు వారు IREPS పోర్టల్ www.ireps.gov.in ద్వారా దిగువ ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01 **టెండర్ రిఫరెన్స్ నం:** GNT-E.24.2024-25, తేది: 06.02.2025 **టెండర్ టైటిల్:** GNT డివిజన్: గుంటూరు డివిజన్‌లో ఇంప్రూవింగ్ ఎర్త్ రిసిస్టెన్స్ వాల్యూస్ & మెయింటైన్ రిలియబుల్ & సేఫ్ పవర్ సప్లయ్ అరేంజ్‌మెంట్స్ కొరకు వివిధ స్టేషన్లు, సర్వీస్ బిల్డింగ్స్, క్వార్టర్స్, సబ్ స్టేషన్స్, LC గేట్స్, పంపింగ్ లొకేషన్స్ మొ॥న వాటి వద్ద హిల్లీ/ రాకీ సాయిల్ ఏరియాలలో మెయింటెనెన్స్ ఫ్రీ ఎర్త్ పిట్స్ ఏర్పాటుచేయుట. **సుమారు విలువ (రూ):** 46,53,192.11, **బయానా: (రూ):** 93,100-00, **టెండరు ఫారం ధర (తిరిగి చెల్లించబడదు) (రూ):** '0'

క్ర.సం. 02 **టెండర్ రిఫరెన్స్ నం:** GNT-E.25.2024-25, తేది: 07.02.2025 **టెండర్ టైటిల్:** GNT డివిజన్: గుంటూరు డివిజన్‌లో కమర్షియల్ స్టాల్స్, అవుట్ సైడర్ కనెక్షన్స్ మొ॥వాటి కోసం ప్రీపెయిడ్ ఎనర్జీ మీటర్స్ ఏర్పాటుచేయుట. **సుమారు విలువ (రూ):** 30,31,125-00, **బయానా: (రూ):** 60,600-00, **టెండరు ఫారం ధర (తిరిగి చెల్లించబడదు) (రూ):** '0'

క్ర.సం. 03 **టెండర్ రిఫరెన్స్ నం:** GNT-E.26.2024-25, తేది: 07.02.2025 **టెండర్ టైటిల్:** GNT డివిజన్: NLPD నుండి DRM కార్యాలయానికి చేరుకునే రహదారి మరియు DRM ఆఫీస్ కాంపౌండులో లైటింగ్‌ను మెరుగుపరచడం మరియు పాత/తుప్పుపట్టిన/ పాడైపోయిన స్థంభాల స్థానంలో కొత్త వీధి దీపాల స్థంభాల ఏర్పాటు. **సుమారు విలువ (రూ):** 37,50,425-57, **బయానా: (రూ):** 75,000-00, **టెండరు ఫారం ధర (తిరిగి చెల్లించబడదు) (రూ):** '0'

ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలు కోసం చివరి తేది మరియు సమయం క్ర.సం.1: 28-02-2025న 11:30 గం॥ వరకు.
ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలు కోసం చివరి తేది మరియు సమయం క్ర.సం: 2: 28-02-2025న 16:00 గం॥ల వరకు.
ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలు కోసం చివరి తేది మరియు సమయం క్ర.సం: 3: 03-03-2025న 11:30 గం॥ల వరకు.
ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in** లో మాత్రమే ప్రచురించబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/M/గుంటూరు

నెం. NW/148/WIII/Tender Notice/ 2024-25, తేది: 10-02-2025

టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకుముందే అప్‌లోడ్ చేయబడినవి

క్ర.సం.1. **టెండర్ నెం.**T202425-2-076, **అథారిటీ:**కో-ఆర్డ్, **పని వివరణ:** SW1: **నాందెడ్ డివిజన్:** మన్మాడ్-ముద్కేడ్ సెక్షన్ i) 4.373 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 300mmకు బల్లాస్ట్ కుషన్ రీకూపేమెంట్ మరియు పెంచుటతో సహా వైడ్ పిఎస్‌సి (కొత్త) స్లీపర్స్ 1660 నెం./కి.మీ.పై కొత్త 60Kg R260తో PSC5 (SH)పై esg 52 kg(SH) రైల్స్ CTR (S). 2) మన్మాడ్-ముద్కేడ్ సెక్షన్: మన్మాడ్-ముద్కేడ్ సెక్షన్: 2.165 కి.మీ. మొత్తం పొడవు కొరకు 60kg (SH) రైల్స్ (LWR)తో **PSC**6 (SH)స్లీపర్స్ M+7 పై Exg.52kg (SH) TRR(S) (మంజూరైన లొకేషన్లు అనెగ్జర్‌గా జతచేయబడినవి) (ప్రాజెక్ట్ ఐడి: 11.04.31.24.3.53.013 & PB ఐటం నెం.156 ఆఫ్ 2024-25), SW-II: నాందెడ్ డివిజన్: Sr.DEN/NE/NED పరిధిలో యార్డ్స్‌లో లూప్‌లైన్స్ మ్యానువల్ డీప్ స్క్రీనింగ్. (13.500 kms). LSWP 2023-24 vide ప్రాజెక్ట్ ఐడి: 11.04.31.23.4.53.006. **టెండర్ విలువ:** రూ. 17352231.92, **బయానా:** రూ. 236800.00, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండర్ ఫారం ధర:** రూ.0/-

క్ర.సం. 01, **టెండర్ నెం.**T-202425-2-076 ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ట్రాక్ మెయింటెనెన్స్ పనితో సహా ఏదేని రైల్వే ట్రాక్ పని పైన తెలిపిన టెండర్ 10-03-2025న 15.00 గం.కు ముగించబడును.

A0176 Sr.DEN/Co-ord/నాందెడ్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

గోల్డ్ హై జంప్

ఒక్కరోజే రూ.2,430 ఎగిసిన తులం ధర

ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.88,500కు చేరిక



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఆల్‌టైమ్ హైలో స్థిరపడ్డాయి. సోమవారం ఒక్కరోజే దేశీయ మార్కెట్‌లో దాదాపు రెండున్నర వేలు పుంజుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు.. స్టాక్, ఫారెక్స్ మార్కెట్లతోపాటు బులియన్ మార్కెట్‌నూ షేక్ చేసేశాయి మరి. ఈ క్రమంలోనే ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల ధర రూ.2,430 ఎగబాకి మునుపెన్నడూ లేనివిధంగా రూ.88,500ను తాకింది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలియజేసింది.

ఇదీ సంగతి..

అగ్రరాజ్యంలోకి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు వేస్తామని ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు కుదేలవగా.. బంగారం, వెండి తదితర కమోడిటీ మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఈ నేపథ్యంలోనే స్పాట్ మార్కెట్లలో ఔన్స్ గోల్డ్ విలువ రికార్డు స్థాయిలో 2,900 డాలర్లు పలికింది. కోమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లోనూ రూ.2,932.69 డాలర్లుగా ట్రేడైంది. త్వరలోనే 3,000 డాలర్లు పలికినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇక సిల్వర్ ఔన్స్ 32.76 డాలర్లను చేరింది. ఈ ట్రెండ్ దెబ్బకు భారతీయ మార్కెట్లలోనూ హోల్‌సేల్, రిటైల్ నగల వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ కనిపించింది. ఫలితంగా ఒక్కసారిగా రేట్లు పైపైకిపోయాయి. నిజానికి గతకొద్ది రోజులుగా గోల్డ్ మార్కెట్ దూకుడు మీదనే ఉన్నది. స్టాక్ మార్కెట్ల ఒడుదొడుకుల నడుమ ఇన్వెస్టర్లు.. సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడి వైపే అడుగులు వేస్తున్నారు. అయితే ట్రంప్ దుందుడుకు నిర్ణయాలతో వాణిజ్య యుద్ధానికి అవకాశాలుండటంతో పుత్తడి ధరలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే వీలే ఉన్నదంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. దీంతో మదుపరులు గోల్డ్‌పై ఇంకా ఇన్వెస్ట్‌మెంట్లు పెట్టవచ్చని అంచనా వేస్తున్నా రు. అదే జరిగితే సరికొత్త శిఖరాలను ధర లు అధిరోహించడం ఖా యమేనన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి ప్పుడు.

హైదరాబాద్‌లో..

దేశ రాజధానిలో ధరలతో పోల్చితే హైదరాబాద్ మార్కెట్‌లో రేట్లు ఒకింత స్థిరంగానే ఉన్నట్టు కనిపిస్తున్నాయి. తులం 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.87,060గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) పసిడి ధర రూ.79,800గా నమోదైంది. గతంతో పోల్చితే వరుసగా రూ.390, రూ.350 చొప్పున పెరిగాయి. ఇక ఢిల్లీలో కిలో వెండి ధర రూ.97,500గా ఉన్నది. మునుపటితో చూస్తే రూ.1,000 పెరిగింది. ఇక ఎంసీఎక్స్‌పై ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఏప్రిల్‌కుగాను 10 గ్రాములు రూ.940 పెరిగి రూ. 85,828గా నమోదైంది. జూన్‌కు రూ.1,015 ఎగిసి రూ.86,636గా ఉన్నది.

త్వరలో తులం లక్ష?

బంగారం ధరలు పెరుగుతున్న తీరును చూస్తే తులం లక్ష రూపాయలను తాకే సమయం ఎంతో దూరంలో లేదనిపిస్తున్నది. రేపటి రోజుల్లో పసిడి ధరలు మరింత పెరుగుతాయంటున్న మార్కెట్ నిపుణులు.. ఈ ఏడాది చివర్లో దేశీయ విపణిలోనే 10 గ్రాములు లక్ష రూపాయల మార్కును తాకినా ఆశ్చర్యపోనవసరం లేదని చెప్తున్నారు మరి. అయితే గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్స్ 2,900 డాలర్ల మార్కును దాటడం ఈ అంచనాలకు బలం చేకూరుస్తున్నది. మొత్తానికి ఈ ఏడాది ధరల స్థిరీకరణకు అవకాశాలు తక్కువేనన్న మాట మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ నుంచి వినిపిస్తున్నది.

రిలయన్స్ స్పోర్ట్ డ్రింక్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:రిలయన్స్ గ్రూపునకు చెందిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తాజాగా స్పోర్ట్స్ హైడ్రేషన్ డ్రింక్ సెగ్మెంట్‌లోకి ప్రవేశించింది. ప్రముఖ శ్రీలంక క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్‌తో కలిసి స్పిన్నర్ పేరుతో ఈ డ్రింక్‌లను మార్కెట్లోకి విడుదల ఏసింది. ఇప్పటికే కంపా కొలా పేరుతో కూల్‌డ్రింక్స్‌ను విక్రయిస్తున్న సంస్థ తాజాగా విడుదల చేసిన 150 ఎంఎల్ సింగిల్-సర్వ్ బాటిల్ కలిగిన స్పోర్ట్స్ డ్రింక్ ధర రూ.10గా నిర్ణయించింది. ఇతర పోటీ సంస్థలైన పెప్సీకో, కోక-కోలాకు చెందిన స్పోర్ట్స్ డ్రింక్స్ కంటే తక్కువ ధరతో విడుదల చేయడం విశేషం.

టాటా బోయింగ్ 300వ ఫ్యూజ్‌లేజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: టాటా బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్ హైదరాబాద్ యూనిట్ నుంచి ఏహెచ్-64 అపాచీ అటాక్ హెలిక్యాప్టర్ కోసం మరో బాడీని డెలివరీ చేసింది. ఈ ఫ్యూజ్‌లెజ్ 300వది కావడం విశేషం. ఇక ఈ హెలిక్యాప్టర్లను అమెరికా ఆర్మీతోపాటు భారత ఆర్మీ కూడా వినియోగిస్తున్నది. దేశీయ ఎయిర్‌పోర్స్ 22 ఏహెచ్-64ఈ అపాచీ హెలిక్యాప్టర్లను కలిగివున్నది. బోయింగ్, టీఏఎస్ఎల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో 900 మంది ఇంజినీర్లు, టెక్నిషన్లు ఉన్నారు. 14 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో తయారైన ఉత్పత్తులు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతున్నాయి.

ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ

సెన్సెక్స్ 548, నిఫ్టీ 178 పాయింట్ల పతనం

ముంబై, ఫిబ్రవరి 10: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగోరోజూ భారీగా నష్టపోయాయి. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25 శాతం సుంకం విధిస్తామని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు మార్కెట్లపై పిడుగుపడ్డట్టు అయింది. మదుపరుల్లో నమ్మకం సడలడంతో అమ్మకాల బటన్ నొక్కారు. బ్లూచిప్ సంస్థల షేర్లతోపాటు బ్యాంకింగ్, మెటల్, చమురు రంగ షేర్లు కుదేలవడం సూచీల పతనానికి ఆజ్యంపోసింది. ఇంట్రాడేలో 750 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 548 పాయింట్లు నష్టపోయి 77,311.80 పాయింట్ల వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 178.35 పాయింట్లు కోల్పోయి 23,381.60 వద్ద స్థిరపడింది. అమెరికా టారిఫ్ భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని, దేశీయ మదుపరులు తమ పెట్టుబడులను ఈక్విటీల నుంచి సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా పతనానికి పరోక్షంగా కారణమయ్యాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

టాప్ లూజర్‌గా పవర్‌గ్రిడ్

నిరుత్సాహాక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో పవర్‌గ్రిడ్ షేరు భారీగా పతనం చెందింది. ఒక దశలో నాలుగు శాతానికి పైగా నష్టపోయిన షేరు చివరకు 3.45 శాతం నష్టంతో రూ.268.70 వద్ద ముగిసింది. దీంతోపాటు టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ షేర్లు కూడా రెండు శాతానికి పైగా మార్కెట్ వాటాను కోల్పోయాయి. అలాగే మహీంద్రా, టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, మారుతి, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. వీటితోపాటు సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, నెస్లె, ఎస్బీఐ షేర్లు పతనం చెందాయి. కానీ, కొటక్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 2.25 శాతం తగ్గగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.06 శాతం క్షీణించాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ రంగ సూచీ అత్యధికంగా 2.69 శాతం నష్టపోగా, మెటల్ 2.63 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 2.61 శాతం, యుటిలిటీ 2.49 శాతం దిగువకు పడిపోయాయి.

నష్టాలకు కారణాలు ఇవే

- అమెరికా దిగుమతి చేసుకునే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకాల ప్రకటన
- దేశీయ మార్కెట్లో విదేశీ మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడం
- రూపాయితో పోలిస్తే డాలర్ మరింత బలపడటం
- దేశీయ కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు

నాలుగు రోజుల్లో 7.68 లక్షల కోట్లు ఆవిరి

స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతుండటంతో లక్షల కోట్ల రూపాయల మదుపరుల సంపద కరిగిపోతున్నది. ఎఫ్ ఐఐలు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, కొత్తగా టారిఫ్ యుద్ధానికి ట్రంప్ తెరలేపడంతో గత నాలుగు సెషన్లలో మదుపరులు రూ.7.68 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో నమోదిత సంస్థల విలువ రూ.7,68,252.32 కోట్లు కరిగిపోయి రూ.4,17,82,573.79 కోట్లకు చేరింది.

88 దగ్గరదాకా..

ఆఖర్లో కోలుకున్న రూపాయి • 5 పైసలు పెరిగి 87.45 వద్ద ముగింపు

ముంబై, ఫిబ్రవరి 10: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ సోమవారం తీవ్ర ఆటుపోట్లకు లోనైంది. ఒకానొక దశలో 50 పైసలు క్షీణించి 88 దరిదాపుల్లోకి దిగజారింది. ఆల్‌టైమ్ ఇంట్రా-డే కనిష్ఠాన్ని తాకుతూ 87.95 స్థాయిని చేరింది. అయితే ఆఖర్లో కోలుకున్నది. ఈ క్రమంలోనే చివరకు 5 పైసలు లాభపడి 87.45 వద్ద ముగిసింది. శుక్రవారం 87.50 దగ్గర ఆగిన విషయం తెలిసిందే. కానీ అంతకుముందు రోజు గురువారం మునుపెన్నడూ లేనివిధంగా 87.59 స్థాయికి పడిపోయి ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో తాజా లాభాలతో వరుసగా రెండు రోజుల ట్రేడింగ్‌లో 14 పైసలు లాభపడిన ట్టైంది. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే స్టీల్, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు వేయడం డాలర్‌ను బలపర్చింది. అమెరికాపై పరస్పర సుంకాలతో బదులిస్తున్న దేశాలపై ప్రతీకార సుంకాలకూ ట్రంప్ దిగుతున్నారు. ఇది అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారితీస్తుందేమోనన్న భయాలు ఇప్పుడు వెంటాడుతున్నాయి. ఈ అంచనాలు కూడా రూపీని బలహీనపరుస్తున్నాయన్న అభిప్రాయాలు ఫారెక్స్ మార్కెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

రిక్తమ్ ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ సేవలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10: హైదరాబాద్ ఆధారిత రిక్తమ్ గ్రూపు తాజాగా కృత్రిమ మేధస్సు(ఏఐ) ఆధారంగా ఇంటర్వ్యూ సేవలు అందించే టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. మానవ వనరుల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంలో సరికొత్త టెక్నాలజీని పరిచయం చేసినట్లు ఇంటర్వ్యూ ఏఐ కో-ఫౌండర్, సీఈవో సిద్ధరామ్ శింగిషెట్టి తెలిపారు. ఈ సేవలతో ఇంటర్వ్యూ మరింత సులభతరం కానున్నదని, అలాగే సమయం ఆదా కానున్నదని ఆయన చెప్పారు.

రెండెకరాల రైతులకు రైతుభరోసా డబ్బులు జమ

8.65 లక్షల మందికి 707 కోట్లు...

హైదరాబాద్, ఫిబ్రవరి 10(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని రెండెకరాల వరకు గల రైతులకు రైతుభరోసా డబ్బులను జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోమవారం రెండెకరాలున్న 8.65 లక్షల రైతులకు రూ.707.54 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్టు పేర్కొంది. ఈనెల 5వ తేదీన ఒక ఎకరం గల 17.03 లక్షల మంది రైతులకు రూ. 557.54 కోట్లు జమ చేసింది. తద్వారా ఇప్పటి వరకు ఒకటి, రెండెకరాలోపు మొత్తం 30 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందజేసినట్టు ప్రభుత్వం పేర్కొంది.

కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

- శ్రీపాదరావు ఇంట్లో బిడ్డలాంటోన్ని
- శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు పక్కన పెట్టారు
- కాంగ్రెస్‌లో కొత్తవారికే ప్రాధాన్యం
- విసిగిపోయా.. చనిపోతున్నా
- విలాసాగర్ మాజీ సర్పంచ్ వీడియో వైరల్

సత్యనారాయణ (ఫైల్)

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం విలాసాగర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత అందె సత్యనారాయణ ఆత్మహత్యకు యత్నించాడు. పార్టీలో కొత్తవారికి అధిక ప్రాధాన్యతనిస్తూ పాతవారిని అవమానపరుస్తున్నారని మానసికంగా కుంగిపోయిన సత్యనారాయణ పురుగుల మందు తాగాడు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడే ముందు వీడియో తీసి వైరల్ చేశాడు. ఆ వీడియోలో సత్యనారాయణ ఆవేదన ఇలా.. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హయాం నుంచి 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నా. మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. చల్లా జక్కిరెడ్డి పార్టీ గెలిచాక కాంగ్రెస్‌లోకి వస్తే అతనికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఏంటి? సీనియర్ నేతలను పక్కన పెట్టి అతని ఇంటికి వెళ్లడం ఏంటి? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వవద్దని, వారి ఇండ్లకు వెళ్లవద్దని మంత్రి శ్రీధర్‌బాబుకు చెప్పినా పట్టించుకోలేదు' అని ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశాడు. గుంట నక్కలు పార్టీ గెలిచాక వస్తూనే ఉంటారని, శ్రీధర్ బాబు చూసుకోవాలని అన్నాడు. సీనియర్ నేతలు ప్రభాకర్, రాజబాబు, గంట దేవేందర్, తిరుపతి ఇలా అనేక మంది చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపాడు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారే మంత్రి కారులో కూర్చోవడం, వారికి మాత్రమే పనులు చేస్తుంటే మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకులు బాధపడాల్సి వస్తుందని పేర్కొన్నాడు. తన చావుతోనైనా అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన సత్యనారాయణను కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

ఆదాయ మార్గాన్ని చేజార్చుకున్న ఆర్టీసీ!

- కుంభమేళాకు బస్సులు నడపని అధికారులు
- ఏపీ బస్సు సర్వీసులను ఆశ్రయిస్తున్న రాష్ట్ర ప్రజలు

ప్రత్యేక ప్యాకేజీతో బస్సులు నడుపుతున్న ఏపీఎస్ ఆర్టీసీ

హైదరాబాద్, ఫిబ్రవరి 10(నమస్తే తెలంగాణ): నిత్యం నష్టాలు.. నష్టాలు అని చెప్పుకునే టీజీఎస్ ఆర్టీసీ.. ఆదాయాన్ని రాబట్టుకోవడంలో మాత్రం చేతికొచ్చిన అవకాశాన్ని జారవిడుచుకున్నది. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు టీజీ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపకపోవడంతో మన రాష్ట్రం నుంచి రోజూ వేలాదిమంది భక్తులు సొంత వాహనాలు, ప్రైవేటు బస్సులు, ఏపీ ఆర్టీసీకి చెందిన బస్సుల్లో వెళ్తున్నారు. రాష్ట్రం నుంచి ప్రత్యేక బస్సులు నడిపితే సంస్థకు అధిక ఆదాయం సమకూరేదని పలువురు ఆర్టీసీ ఉద్యోగులే చెబుతున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ కుంభమేళాకు ప్రత్యేక సర్వీసులు నడుపుతుండటంతో మన రాష్ట్రానికి చెందిన భక్తులు ఏపీకి చెందిన ఆర్టీసీ బస్సులను బుక్‌చేసుకొని వెళ్తున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీకి రూ. 8000, స్టార్ లైనర్ నాన్-ఏసీ స్లీపర్‌కి రూ. 11,000, వెన్నెల ఏసీ స్లీపర్‌కు రూ. 14,500ల చొప్పున టికెట్ ధరలు ఖరారు చేసి నడుపుతుంది. అలాగే వారణాసి, అయోధ్య వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునే విధంగా 3,600 కిలోమీటర్ల మేర ఎనిమిది రోజుల టూర్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ అంశంపై టీజీ ఆర్టీసీ అధికారులను వివరణ కోరగా, మన బస్సులు దూర ప్రయాణాలకు పనికిరావని సెలవిచ్చారు.

మా ఇల్లు కూలగొట్టొద్దు

ప్రజావాణిలో కాంగ్రెస్ నేత చంద్రశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): తన ఇంటిని కూల్చొద్దని కాంగ్రెస్ నాయకుడు, సినీ నటుడు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి ఆయన హాజరై ఈ మేరకు దరఖాస్తు చేశారు. కేబీఆర్ పార్క్ వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా తన ఇంటికి మార్కింగ్ చేశారని తెలిపారు. ఒకవైపు 20 అడుగులు, మరోవైపు 36 అడుగుల భూమి సేకరిస్తున్నారని పేర్కొన్నారు. తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో స్వయంగా కాంగ్రెస్ నేతే ప్రజాభవన్‌కు వచ్చి ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 35 నుంచి 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రెండు, మూడు రోజుల్లో 2 నుంచి 5డిగ్రీల వరకు ఈ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కనిపిస్తున్నది. ఈ ఏడాది వేసవిలో ఎండల తీవ్రత తప్పదని వాతావరణ శాఖ అదికారులు చెబుతున్నారు. జగిత్యాల జిల్లా మారెడుపల్లిలో అత్యధికంగా 37.6, డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ తెలిపింది.

కాలేజీల్లో తెలంగాణ నంబర్ 2

- ప్రతి లక్ష మంది విద్యార్థులకు అత్యధిక కాలేజీలున్న రాష్ట్రాల్లో దేశంలోనే రెండో స్థానం
- గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో ఐదో స్థానం
- ఉన్నత విద్యపై నీతి ఆయోగ్ నివేదిక
- 2021-22 లెక్కలతో రిపోర్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: కాలేజ్ డెన్సిటీలో దేశంలోనే తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. 'రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యా వ్యాప్తి' పేరుతో నీతి ఆయోగ్ సోమవారం ఒక నివేదిక విడుదల చేసింది. 2021-22లో తీసుకున్న లెక్కల ఆధారంగా పలు అంశాలను ఈ నివేదికలో వెల్లడించింది. కాలేజ్ డెన్సిటీ (18-23 ఏండ్ల మధ్య వయసు ఉన్న లక్ష మంది జనాభాకు ఉన్న కళాశాలల సంఖ్య సగటు)లో జాతీయ సగటు 30 ఉండగా, తెలంగాణ 52 కళాశాలలతో దేశంలో రెండో స్థానంలో ఉంది. 18-23 ఏండ్ల వయసు వారు ఉన్నత విద్య కోసం నమోదు చేసుకునే నిష్పత్తి(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో)లోనూ తెలంగాణ ముందంజలో ఉంది. 2021-22లో ఈ నిష్పత్తిలో జాతీయ సగటు 28.4 శాతం ఉండగా తెలంగాణ 40 శాతంతో దేశంలో ఐదో స్థానంలో నిలిచింది. కాగా, 1950-51లో దేశంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 0.4 శాతం ఉండగా ఇప్పుడు 71 రెట్లు పెరిగిందని ఈ నివేదిక తెలిపింది.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

వర్గీకరణపై చర్చించేందుకు అవకాశమివ్వండి

సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ మాదిగ లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణలో లోపాలు ఉన్నాయని, వాటిపై చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్